క్లుప్తంగా

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



విద్యార్థినితో మాట్లాడుతున్న కలెక్టర్

యాదగిరిగుట్ట రూరల్: విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం మండలంలోని సైదాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట డిపో పరిధిలోని గ్రామాల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు, విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రయాణికుల సమస్యలు తెలపడంతోపాటు సూచనలు, సలహాలు ఇవ్వడానికి సెల్ 99592 26310 నంబర్‌కు డయల్ చేయాలని కోరారు.

రైతాంగానికి సాగు నీరు అందించేందుకు కృషి

అడ్డగూడూరు : రైతాంగానికి సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని మానాయికుంట మూసీవాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం ఇరిగేషన్ ఆధికారులతో కలిసి గురువారం వాగును పరిశీలించారు. ఆయన వెంట పలువురు ఇరిగేషన్ అధికారులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి



నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరిటౌన్ : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవా లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేఖ బాబురావు, సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, కూర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ కల్యాణ మండపం పరిశీలన

భువనగిరి : పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని టీటీడీ కల్యాణ మండపాన్ని గురువారం తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యుడు నన్నూ నర్సిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కల్యాణ మండపం నిర్వహణ తీరు, కావాల్సిన వసతుల విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కుందారపు కృష్ణాచారి, బచ్చు శ్రీనివాస్ గుప్తా, హరీష్, సైదులు, పాండు ఉన్నారు.

ఏఎంఆర్ షాదీఖానా చైర్మన్‌గా కరీం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖానా చైర్మన్‌గా షేక్ కరీంను నియమిస్తూ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నియామకపత్రాన్ని అందజేశారు. సభ్యులు గా ఎండీ.ఖయ్రూమోద్దీన్, ఎండీ.జహీర్, ఎండీ.షారూఖ్, ఎండీ అబ్బాసియాబేగంలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, ఎండీ ఎజాస్‌పాషా, రహీం పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తాం

యాదగిరిగుట్ట: టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో కృష్ణాచారి, బాల్‌నర్సింహా, రాముని హరీష్, నరసింహా గౌడ్ బాబురావు గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు వివిధ వేషధారణల్లో అలరించారు. పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : బహుమతులు అందజేస్తున్న అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్



ఆలేరురూరల్ : టంగుటూరు హైస్కూల్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



రామన్నపేట : జాతీయ నాయకుల వేషధారణలో వివేకానంద హైస్కూల్ విద్యార్థులు



భూదాన్‌పోచంపల్లి : నెహ్రూ వేషధారణలో లిటిల్‌ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు



చౌటుప్పల్ : నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ట్రినిటీ స్కూల్ విద్యార్థులు



బీబీనగర్ : ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



భువనగిరి రూరల్ : చందుపట్ల అంగన్‌వాడీ కేంద్రంలో..



మోత్కూరు : పాటిమట్ల జెడ్పీ హైస్కూల్‌లో..



రాజాపేట : పారుపల్లి జెడ్పీ హైస్కూల్‌లో..



మోటకొండూర్ : మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో..



భువనగిరి : కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..



భువనగిరి : జాతీయ నాయకుల వేషధారణలో సాధన స్కూల్ విద్యార్థులు



రామన్నపేట : వివిధ వేషధారణల్లో కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు



వలిగొండ : శ్రీ చైతన్య పాఠశాలలో..

ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్టరూరల్ : దాతర్‌పల్లి గ్రామ చెరువు వద్ద పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో అలుగుపోస్తున్న చెరువును సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి, పూలు చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గొల్లగుడిసెల గ్రామం వద్ద గొలుసుకట్టు కాల్వల మరమ్మతు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ కాల్నె భాస్కర్, కర్రె వీరయ్య, సత్తయ్య, రాజిరెడ్డి, సిద్దిరాజ, రాజలింగం , వెంకటేష్, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

యాదగిరిగుట్ట: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్ మాధార్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, ఆయా మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం



ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలు తిరిగి దాడులకు పాల్పడుతుందనే దుష్ప్రచారం చేస్తుందన్నారు. రూ.2 లక్షల మాఫీకి అనేక షరతులు విధించడంతో వేలాది మంది రైతులు రుణమాఫీ కోల్పోయారన్నారు. కల్యాణలక్ష్మి పథకం తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాన్నే అమలు చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా ఏర్పాటు చేసి మార్కెట్‌కు తరలించడంతో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు కోరె భిక్షపతి, మండల నాయకులు గర్దాసు లింగయ్య, తిరుమల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, దశరథ, ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ పద్మావతి

గుండాల : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఏడీఏ బి.పద్మావతి అన్నారు. గురువారం మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు తేమ శాతాన్ని పరిశీలించాలన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. ఆమె వెంట ఎంఏఓ సుజాత, ఏఈఓ క్రాంతికుమార్, ఆకాంక్ష, సెంటర్ ఇన్‌చార్జ్ మంగ, కుమారస్వామి పలువురు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం



మోత్కూరు : సహకార సంఘం జెండా ఆవిష్కరిస్తున్న సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు



భూదాన్‌పోచంపల్లి : జెండావిష్కరణ చేస్తున్న పీఏసీఎస్ సీఈఓ రెబ్బాస్ నర్సింహ

మోత్కూరు : మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆవరణలో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం జెండాను సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో కె.వరలక్ష్మి, డైరెక్టర్లు గు ర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పురుగుల మల్లయ్య, కౌన్సిలర్ పురుగుల వెంకన్న, అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, పల్లె భిక్షం, మున్నీర్, బాలెంల మధు పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట సింగిల్‌విండో కార్యాలయంలో గురువారం సహకార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి సహకార సంఘం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ గూడూరు జంగారెడ్డి డైరెక్టర్లు కల్లూరి సైదమ్మ, పిట్ట విజయ్‌కుమార్‌రెడ్డి, కొమ్ము అంజమ్మ, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరమితి సంఘం లో గురువారం సహకార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం జెండాను చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, డైరెక్టర్లు పోగుల నర్సిరెడ్డి, కదారి శ్రీశైలం, సీఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో గురువారం సహకార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను చైర్మన్ గూదే బాల్ నర్సింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భరత్ కుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు పీఏసీఎస్ ఆవరణలో గురువారం సహకార వా రోత్సవాలను నిర్వహించారు. పీఏసీఎస్ సీఈఓ రెబ్బాస్ నర్సింహ జెండావిష్కరణ చేశారు.

రైతులకు అండగా నిలుస్తాం

చౌటుప్పల్ : రైతులకు అన్నివిధాలుగా అండగా నిలుస్తామని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం సింగిల్‌విండో కార్యాలయంలో సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఎరుకల రమేష్, డైరెక్టర్ గుండెబోయిన రూపమ్మమల్లయ్య, సిబ్బంది మహేష్, బాలరాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సింగిల్‌విండో చెర్మన్, డైరెక్టర్లు



చౌటుప్పల్ : సహకార వారోత్సవాల్లో పాల్గొన్న సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి

పీహెచ్‌సీ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్‌కాలనీలో నిలిచిపోయిన పీహెచ్‌సీ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ భువనగిరి పట్టణ కార్యదర్శి ఎండీ సలీం డిమాండ్ చేశారు. కాలనీలో నిలిచిపోయిన పీహెచ్‌సీ భవనాన్ని గురువారం డీవైఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు రియాజ్, సాజిద్, మణికంట, సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా వడ్డెమాన్ విప్లవ్

ఆలేరురూరల్ : డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆలేరు పట్ట ణానికి చెందిన వడ్డెమాన్ విప్లవ్‌ను నియమిస్తూ ఆసంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ గురువారం నియామకపత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీవైఎఫ్ఐ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

వైభవంగా జలబిందెల మహోత్సవం



జలబిందెలు ఎత్తుకుని వస్తున్న గౌడ కులస్తులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న కాటమయ్య పండుగలో భాగంగా గురువారం జలబిందెల మహోత్సవాన్ని గౌడ కులస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మోకు, ముస్తాదులకు పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు బత్తుల లక్ష్మయ్య, అధ్యక్షుడు చింతకింది అంజయ్య, ఉపాధ్యక్షులు చెవగోని వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్, ప్రదానకార్యదర్శి తొర్పునూరి వెంకటేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శ్రీశైలం, ప్రతినిధులు సత్యనారాయణ, బాబు, రమేష్, మల్లేషం, లింగస్వామి, మహేందర్, రవి, అశోక్, స్వామి, బాలకృష్ణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



చౌటుప్పల్ రూరల్ : అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మన్మథకుమార్



భువనగిరి క్రైం : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ చంద్రబాబు

చౌటుప్పల్ రూరల్: సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని సీఐ మన్మథకుమార్ అన్నారు. మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో గురువారం సైబర్ నేరాలు ,డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించొద్దన్నారు. సెల్‌ఫోన్‌లలో వచ్చే ఓటీపీలు, అనుమానిత లింక్‌లు ఓపెన్ చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాదగిరి, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి క్రైం : మండలంలోని పగిడిపల్లి గ్రామంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. డ్రగ్స్‌కు , చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల తీరును వివరించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శ్రీని వాస్ రావు, రూరల్ ఎస్‌హెచ్‌ఓ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

చేరాల నర్సింహ మృతి పార్టీకి తీరనిలోటు

భూదాన్‌పోచంపల్లి : సీపీఐ సీనియర్ నాయకుడు చేరాల నర్సింహ మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ జిల్లాకార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం నర్సింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి భూషణ్, పబ్బు యాదయ్య, మిర్యాల కృష్ణమూర్తి, సుర్కంటి సాయిరెడ్డి, రాములు, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ ఇమ్రాన్, వేశాల అశోక్, చెక్క వెంకటేష్ ఉన్నారు.

పలువురి నివాళి..

చేరాల నర్సింహ మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, ముత్యాల మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలువిజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు గుండు మధు, మోటె రజిత రాజు తదితరులు ఉన్నారు.

బయోటెక్నాలజీ పరిశోధన కేంద్రం సందర్శన

రాజాపేట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎడ్యూకేషనల్ టూర్‌లో భాగంగా గ్రామానికి చెందిన సైంటిస్టు ఎలగందుల రమేష్ సహకారంతో గురువారం హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ (సీడీఎఫ్‌డీ)ని సందర్శించారు. పరిశోధనా కేంద్రంలో నిర్వహించే పరిశోధనల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దేశ్‌ముఖి ,సాయినగర్ గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తీరును గురువారం జెడ్పీ సీఈఓ శోభారాణి పరిశీలించారు. ఎన్యుమరేటర్స్‌కు ప లు సూచనలు చేశారు. సర్వే వేగవంతంగా చేపట్టాలని కుటుంబ వివరాలను వివరంగా తీసుకోవాలన్నారు. అనంతరం దేశ్‌ముఖిలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆమె వెంట పలువురు వ్యవసాయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



చౌటుప్పల్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీగాయత్రి పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్‌రెడ్డి, గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చెన్నగాని ఆంజనేయులు, ప్రిన్సిపల్ కోడెల ఆంజనేయులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని చిన్నకొండూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరిరెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చెరువులో చేప పిల్లలు విడుదల

రామన్నపేట : మండలంలోని వెంకటరామయ్య చెరువులో గురువారం మత్స్యశాఖ అధికారులు, స్థానిక మత్స్యకారులతో కలిసి చేపల పిల్లలు వదిలారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు హనుమంతు, మత్స్యగిరి, ఇస్తారి, గోవర్ధన్, బోళ్ల సైదులు, సైదులు, మణి, గణేష్ పాల్గొన్నారు.

మోత్కూరు ఎంపీడీఓగా బాలాజీ

మోత్కూరు : మోత్కూరు ఎంపీడీఓగా బాలాజీని నియమిస్తూ జెడ్పీ సీఈఓ శోభారాణి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో వలిగొండ మండల పరిషత్ సూపరింటెండెంట్ నిరంజన్‌వలి ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వహించారు.

సంతోష్ నగర్‌లో అన్నదానం

భువనగిరిటౌన్ : జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని సంతోష్ నగర్‌లో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని పట్టణ సీఐ సురేష్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, ఎండీ అఖిల్, ఎండీ జలీల్, రిజవాన్, అవైస్ చిస్తీ, డాకొరి నిరంజన్ పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారులకు అభినందన

భువనగిరి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన 68వ ఎస్‌జీఎఫ్ అండర్–17 హాకీ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లాకు చెందిన క్రీడాకారులను గురువారం జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజనేయులు అభినందించారు. క్రీడాకారులకు మెమొంటోలు అందజేసి సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన ఎగ్గె నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు. నవీన్ చిన్ననాటి మిత్రులు రూ. 52వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నానచర్ల గణేష్, మహేందర్, శివ, శ్యామ్, పవన్, సురేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

మైనింగ్ లీజును రద్దు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన మైనింగ్ లీజ్‌ను రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రసాదం విష్ణు అన్నారు. గురువారం మైనింగ్ చేస్తున్న ప్రదేశాన్ని రైతులతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి జంగయ్య, కోట భూపాల్‌రెడ్డి, బోయపల్లి పురుషోత్తం రెడ్డి, సుక్క శంకరయ్య, సుక్క ఇస్తారి, అచ్చయ్య, సామల నర్సిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ముత్తయ్య, చిన్న భూపాల్‌రెడ్డి, మంటిపల్లి ఐలయ్య, యాదయ్య, రాములు, బాల్‌రెడ్డి, నర్సింహ ఉన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషిచేయాలి

మోటకొండూర్: అమరుల ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వస్పరి బాలమల్లేష్ అన్నారు. గురువారం మండలంలోని మేడికుంటపల్లి గ్రామంలో సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో అమరుల సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపేట చంద్రయ్య, అంజయ్య, రవి, విజయ, మల్లేష్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా సుదర్శన్

మోటకొండూర్ : మండల కేంద్రంలో యూటీఎఫ్ మండల మహా సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వడ్డేపల్లి సుదర్శన్ ప్రధాన కార్యదర్శిగా శంకర్, ఉపాధ్యక్షులుగా మధుసూదన్ రెడ్డి, మీరా, కోశాధికారిగా పరమేశ్వర్, కార్యదర్శులుగా ఫరూక్, నిర్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజగోపాల్, వెంకటేశ్వర్ రెడ్డి పలువురు యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.